ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 86 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం 28 ఏప్రిల్ 2026 పేజీలు : 04 వెల : 02




2వ పేజీలో

## విజయం కన్నా ఓటమే గొప్ప పాఠం నేర్పుతుంది

ఏయూ శతాబ్ది వేడుకల్లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపరాష్ట్రపతి

అంతర్గత ఒత్తిడిని జయించడంపై విద్యార్థులకు కీలక సందేశం

విజయం కంటే ఓటమి నుంచే ఎక్కువ నేర్చుకోవచ్చని వ్యాఖ్య

ఏపీ అభివృద్ధి ప్రయాణాన్ని, సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించిన ఉపరాష్ట్రపతి

ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయంగా ఏయూ ఎదగాలని ఆకాంక్ష



2వ పేజీలో

## నేను రేపిస్ట్‌ను కాను!

- పిల్లలపై లైంగిక దాడి చేసే వ్యక్తినీ కాను
- కాల్పుల నిందితుడు రాసిన అంశాలను
- నాకు ఆపాదించొద్దు.. నేను నిర్దోషిని
- అలాంటి అంశాలు చదవడం సిగ్గుచేటు
- ఇంటర్వ్యూలో విలేకరిపై ట్రంప్ ఆగ్రహం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ విలేకరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్వేతసౌధం మీడియా ప్రతినిధుల విందులో కాల్పులకు తెగబడిన థామస్ అలెన్ రాసిన నోట్‌ను చదివిన విలేకరిపై ట్రంప్ మండిపడ్డారు.



2వ పేజీలో

## మీ ఎదుట విచారణకు హాజరు కాను



**నా లాయర్ కూడా వాదనలు వినిపించరు**

**న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదు**

**రెక్యూసల్ పిటిషన్ తిరస్కరణపై సుప్రీంకెళ్తా**

**ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ స్వర్ణకాంతకు ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ లేఖ**

ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం వ్యవహారంలో తాను వ్యక్తిగతంగా కానీ, లాయర్ ద్వారా కానీ ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట విచారణకు హాజరు కాబోనని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) కన్వీనర్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం వద్ద విచారణ తటస్థంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని తాను అనుకోవడం లేదన్నారు. అక్కడ న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని పేర్కొన్నారు. ఈ మేరకు జస్టిస్ స్వర్ణకాంత శర్మకే కేజ్రీవాల్ సోమవారం 4పేజీల లేఖ రాశారు. ఈ విషయాన్ని ఆప్ వెల్లడించింది. కేజ్రీవాల్ కూడా దీనిపై ఎక్స్‌లో వీడియో పోస్టు చేశారు. తాను మహాత్మా గాంధీ చూపించిన సత్యాగ్రహ మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. తన రెక్యూసల్ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ తిరస్కరించడంపై సుప్రీంకోర్టుకు వెళ్తానని తెలిపారు. తన పోరాటం గెలుపు.. ఓటముల గురించి కాదని, ధర్మం.. అధర్మం గురించి అని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న నిర్ణయం న్యాయవ్యవస్థను అపహాస్యం చేయడానికి కాదన్నారు. మద్యం కేసులో జస్టిస్ స్వర్ణకాంత శర్మ జడ్జిగా వద్దని, ఆమె పక్షపాతంగా వ్యవహరించే అవకాశం ఉందని కేజ్రీవాల్ గతంలో దాఖలు చేసిన రెక్యూసల్ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ తిరస్కరించిన సంగతి తెలిసిందే.

## బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి వస్తా

**పశ్చిమ బెంగాల్‌లో కమల వికాసం తథ్యం**

**తూర్పు భారతదేశ భవిష్యత్తుకు ఈ ఎన్నికలు అత్యంత కీలకం**

**ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ**

**మా, మాటీ, మానుష్ ను వదిలేశారు**

**తీర్థయాత్రలాగ గడిచింది ఆడియో సందేశం, బహిరంగ లేఖ విడుదల చేసిన మోదీ**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో తాను వెళ్లిన ప్రతిచోటా ప్రజల నాడిని గమనించానని, బీజేపీ విజయం ఖాయమని తేలిపోయినట్లు వెల్లడించారు. మే 4 తర్వాత బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి పశ్చిమ బెంగాల్‌కు తిరిగి వస్తానని ప్రకటించారు.



## ఫ్రీగా పెట్రోల్ పంపిణీ!

- నో స్టాక్ బోర్డుల వేళ.. పెద్ద మనసు చాటుకున్న తిరుపతి బంక్ యజమాని..
- ఏపీని వెంటాడుతున్న పెట్రోల్, డీజిల్ కొరత
- రాష్ట్రవ్యాప్తంగా బంకుల వద్ద దర్శనమిస్తున్న నో స్టాక్ బోర్డులు
- తిరుపతిలో ఉచితంగా పెట్రోల్ పంపిణీ చేస్తున్న బంక్ యజమాని
- దాదాపు 5 వేల మందికి లీటర్ చొప్పున ఉచితంగా పెట్రోల్
- ప్రజల ఇబ్బందులు చూసి చలించిపోయి సాయం చేస్తున్నట్లు వెల్లడి




2వ పేజీలో

## వాణిజ్య బంధం బలోపేతం

**స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారత్, న్యూజిలాండ్ సంతకాలు**

**100 శాతం భారత ఎగుమతులపై సున్నా సుంకాలు**

**భారత్‌లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు న్యూజిలాండ్ అంగీకారం**

**54.11 శాతం న్యూజిలాండ్ ఉత్పత్తులపై సున్నా సుంకాలు అమలు చేయనున్న భారత్**



భారత్, న్యూజిలాండ్ మధ్య స్నేహసంబంధాల్లో మరో అడుగు ముందుకు పడింది. కీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)పై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం.. భారతదేశంలో ఉత్పత్తి అయ్యే వస్త్రాలు, తోలు పాదరక్షలు, రత్నాలు. ఆభరణాలతో సహా 100 శాతం ఎగుమతులపై న్యూజిలాండ్‌లో సుంకాలు సున్నాకు చేరుకుంటాయి. సుంకాలు లేకుండానే భారత్ తమ ఉత్పత్తులను న్యూజిలాండ్ మార్కెట్‌లో విక్రయించుకోవచ్చు.

# రాబోయే వందేళ్లలో బెస్ట్ బ్రాండ్‌గా ఏయూ: సీఎం

ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచంలోని టాప్ 100, దేశంలోని టాప్ 5 విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా నిలపాలన్నదే తన లక్ష్యమని, ఇందుకు తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.500 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ 100 సంవత్సరాల ఉత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధికి తన దార్శనికతను, ప్రభుత్వ ప్రణాళికలను ఆవిష్కరించారు.

**విశాఖ అభివృద్ధి అన్‌స్టాపబుల్ :** విశాఖ నగరం రేపటి నుంచి గ్లోబల్ సిటీగా మారబోతోందని, దీని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్ అని చంద్రబాబు అన్నారు. నగరానికి రానున్న అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్‌కు మంగళవారం శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. యూనివర్సిటీలో ఇప్పటికే రూ.64 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించినట్టు తెలిపారు. విద్యాలయాలు కేవలం డిగ్రీలు, పట్టాలు ఇచ్చే కేంద్రాలుగా కాకుండా, నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. సచిన్ టెండూల్కర్ చెప్పినట్టుగా, విశాఖ సముద్ర తీరంలోని ప్రశాంత వాతావరణం ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు.

**యువతకు స్ఫూర్తిదాయక సందేశం :** "చాలామంది నా వయసు 76 అంటారు, కానీ నేనెప్పుడూ అలా అనుకోను. నా ఆలోచనలు 26 ఏళ్ల వ్యక్తిలా ఉంటాయి" అంటూ యువతను ఉత్తేజపరిచారు. గతంలో తాను ఐటీని తీసుకొస్తే, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీల గురించి మాట్లాడుతున్నామని, భవిష్యత్ సాంకేతికతపై దృష్టి సారించాలని సూచించారు. "నాలెడ్జ్, ఇన్నోవేషన్, టెక్నాలజీపై దృష్టి పెడితే సాధారణ వ్యక్తులు కూడా అసాధారణ విజయాలు సాధించవచ్చు. మీరు ఉద్యోగాలు చేయడం కాదు, వందల మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. అందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది," అని భరోసా ఇచ్చారు.

**ఏయూ ఘన చరిత్ర.. పూర్వ విద్యార్థులకు పిలుపు :** ఆంధ్రా యూనివర్సిటీకి వందేళ్ల ఘన చరిత్ర ఉందని, దీనికి తొలి వీసీ కట్టమంచి రామలింగారెడ్డి బలమైన పునాదులు వేయగా, రెండో వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. ఈ వర్సిటీ రచయితలకు, కళాకారులకు 'కళాప్రపూర్ణ' బిరుదులిచ్చి గౌరవించిందని, ప్రస్తుతం 58 దేశాల విద్యార్థులు ఇక్కడ చదువుకోవడం గర్వకారణమని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.500 కోట్లకు అదనంగా, పూర్వ విద్యార్థులు, దాతలు మరో రూ.500 కోట్లు సమీకరించాలని పిలుపునిచ్చారు. ఇక్కడే చదివిన జీఎంఆర్, మోహన్ రెడ్డి, లారన్ సత్యానారాయణతో పాటు మరికొందరు వ్యాపారులు ఉన్నారు. వారి సాయంతో పాటు, ఒక్కో విద్యార్థి ఒక్కో రూపాయి సాయం అందించినా రూ.500 కోట్ల కార్పస్ ఫండ్ వస్తుంది.

**స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నిర్మాణమే లక్ష్యం :** తాను, తన మిత్రుడు పవన్ కల్యాణ్ కలిసి ప్రధాని నరేంద్ర మోదీ పూర్తి సహకారంతో ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడానికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రధాని సంకల్పం 'వికసిత భారత్ 2047' అయితే, తమ సంకల్పం 'స్వర్ణాంధ్రప్రదేశ్ 2047' అని పునరుద్ఘాటించారు. ఆ సంకల్ప సాధన కోసం జైత్రయాత్రను ఈ ఆంధ్రా యూనివర్సిటీ నుంచే ప్రారంభిస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు. పిల్లలకు ఇచ్చే అసలైన ఆస్తి చదువేనని, దానిని అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని హామీ ఇచ్చారు. "వంద సంవత్సరాల వేడుక రోజు చెబుతున్నా, రాబోయే వంద సంవత్సరాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) మరో సరికొత్త చరిత్రను సృష్టిస్తుంది... ప్రపంచంలోనే ఓ ఉత్తమ బ్రాండ్‌గా నిలుస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థుల ఉత్సాహాన్ని చూస్తుంటే వారి ఆనందం ఆకాశాన్ని తాకుతోందని అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వందేళ్ల ఏయూ పండుగ ఒక చారిత్రక ఘట్టమైతే, ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయడం మరో చరిత్ర అని అన్నారు. గూగుల్ కంటే ముందే ఏయూ తన ఖ్యాతితో ప్రపంచాన్ని విశాఖతో అనుసంధానం చేసిందని, వివిధ దేశాల విద్యార్థులు ఇక్కడ చదవడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. రాష్ట్ర విభజన తర్వాత మొట్టమొదటి కేబినెట్ సమావేశాన్ని ఏయూలోనే నిర్వహించామని, ఇది ఈ వర్సిటీకున్న ప్రత్యేకతను చాటుతోందని గుర్తుచేశారు. ఏయూ చారిత్రక నేపథ్యాన్ని, దానికి సేవ చేసిన మహానుభావులను చంద్రబాబు స్మరించుకున్నారు. స్వాతంత్ర్య పోరాటం కంటే ముందే ఏర్పాటైన ఈ విశ్వవిద్యాలయ అభివృద్ధికి జైపూర్ రాజా విక్రమ దేవ్, గజపతి, పిఠాపురం, బొబ్బిలి రాజవంశీయులు చేసిన కృషిని మర్చిపోలేమని అన్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన కట్టమంచి రామలింగారెడ్డి తొలి వీసీగా బలమైన పునాది వేస్తే, రెండో వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశ రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. వెంకయ్య నాయుడు వంటి ఎందరో రాజకీయ ఉద్దండులను, పారిశ్రామికవేత్తలను అందించిన ఘనత ఏయూదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.112 కోట్లతో 9 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. యూనివర్సిటీలు కేవలం డిగ్రీలు ఇచ్చే కేంద్రాలుగా కాకుండా, సమాజాన్ని ప్రభావితం చేసే ఆవిష్కరణలకు, స్టార్టప్‌లకు వేదిక కావాలని పిలుపునిచ్చారు. నాలెడ్జ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. "పని చేసే బాధ్యత మాది, సహకరించే బాధ్యత మాది, కానీ నిరూపించుకోవాల్సిన బాధ్యత మీదే" అంటూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. బంగారం లాంటి విద్యార్థులు, మంచి ప్రొఫెసర్లు ఉన్నారని, ప్రపంచంలోని జ్ఞానాన్ని ఇక్కడికి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గతం స్ఫూర్తితో భవిష్యత్‌లో ఏయూ మరో అద్భుతమైన చరిత్ర సృష్టిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకుందని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

## విజయం కన్నా ఓటమే గొప్ప పాఠం నేర్పుతుంది

విజయం సాధించాలంటే ముందు మన అంతర్గత ఒత్తిడిని జయించాలని, అప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిలో ఉండే అంతర్గత ఒత్తిడిని అధిగమించగలిగితేనే ఏ రంగంలోనైనా రాణించగలమని స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను ఉదాహరణగా చూపుతూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "క్రికెట్ దేవుడిగా పిలిచే సచిన్ టెండూల్కర్ కూడా తన 100వ సెంచరీ చేయడానికి చాలా సమయం తీసుకున్నారు. ఆ సమయంలో ఆయన తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొన్నారు. కానీ, ఓపికతో, పట్టుదలతో ఆ ఒత్తిడిని జయించి తన లక్ష్యాన్ని సాధించారు. జీవితంలో గెలుపోటములు సహజం. నిజానికి విజయం కంటే ఓటములే మనకు ఎక్కువ గుణపాఠాలు నేర్పుతాయి. కాబట్టి ఓటమికి భయపడకుండా, మరింత ధైర్యంతో ముందుకు సాగాలి" అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల చరిత్రను, దేశానికి అందించిన సేవలను ఉపరాష్ట్రపతి కొనియాడారు. ఈ విశ్వవిద్యాలయం వందేళ్లుగా ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచిందని, ఎందరో మేధావులను దేశానికి అందించిందని గుర్తుచేశారు. ముఖ్యంగా ఈ యూనివర్సిటీ రెండో ఉపకులపతిగా పనిచేసి, ఆ తర్వాత భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మేధోసంపత్తిని, నైతిక స్పష్టతను స్మరించుకున్నారు. విద్య ద్వారా మేధస్సుతో పాటు వ్యక్తిత్వాన్ని కూడా పెంపొందించాలన్న ఆయన ఆశయం నేటికీ ఆదర్శనీయమన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి ఎందరో ప్రముఖులు ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులు కావడం గర్వకారణమన్నారు. శాంతిస్వరూప్ భట్నాగర్, పద్మవిభూషణ్, పద్మశ్రీ వంటి ఎన్నో పురస్కారాలు పొందిన మేధావులను అందించిన ఘనత ఏయూదని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంపై కూడా ఉపరాష్ట్రపతి ప్రశంసలు కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం, ఆంధ్రప్రదేశ్ సామర్థ్యంపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందినప్పుడు తాను రాజ్యసభకు అధ్యక్షత వహించానని, ఆ క్షణంలో ఏపీ ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూశానని గుర్తు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్న "వికసిత భారత్" నిర్మాణానికి "వికసిత ఆంధ్రప్రదేశ్" దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిభను సరైన మార్గంలో ఉపయోగిస్తేనే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని సూచించారు. భవిష్యత్తులో ఆంధ్రా యూనివర్సిటీ జాతీయంగానే కాకుండా, అంతర్జాతీయ పటంలోనూ ఒక అగ్రగామి విశ్వవిద్యాలయంగా వెలుగొందాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి వస్తా

సోమవారం ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బారక్‌పూర్‌లో ఎన్నికల ప్రచారంలో మోదీ పాల్గొన్నారు. రెండో విడత ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. సిండికేట్ రాజ్, రాజకీయ హింస, చొరబాట్లు, ఆర్థిక పతనానికి తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వం వహిస్తోందని మండిపడ్డారు. తూర్పు భారతదేశ భవిష్యత్తుకు ఈ ఎన్నికలు అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. పశ్చిమ బెంగాల్ ప్రగతి దేశ అభివృద్ధితో ముడిపడి ఉందన్నారు. తూర్పు ప్రాంతం తన చారిత్రక బలాన్ని, ప్రతిష్టను తిరిగి పొందాలని ఆకాంక్షించారు.

**మా, మాటీ, మానుష్ ను వదిలేశారు :** తృణమూల్ కాంగ్రెస్ పాలనలో బెంగాల్ అభివృద్ధి తిరుగుముఖం పట్టింది. బెదిరింపులు, దూషణలు, అబద్ధాలకు ఆ పార్టీ పర్యాయపదంగా మారింది. తృణమూల్ కాంగ్రెస్ పెద్దలు నన్ను, రాజ్యాంగబద్ధ సంస్థలను, చివరికి సాయుధ దళాలను కూడా లక్ష్యంగా చేసుకున్నారు. ఇష్టానుసారంగా దూషించారు. గత 15 ఏళ్లలో ఏం సాధించారని ప్రశ్నిస్తే ఒక్కరు కూడా సమాధానం చెప్పడం లేదు. అధికారంలోకి వచ్చేందుకు వాడుకున్న నినాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ నేడు వదిలేసింది. మా, మాటీ, మానుష్‌ను పక్కనపెట్టారు. మహిళలు, రైతులు, యువత కోసం చేసిందేమీ లేదు.

**ఇది మోదీ గ్యారంటీ :** కోల్‌కతాను లండన్‌లా మారుస్తామని టీఎంసీ హామీ ఇచ్చింది. కానీ, చొరబాటుదార్లకు అడ్డాగా మార్చేసింది. బీజేపీ అధికారంలోకి రాగానే చొరబాటుదార్లను బయటకు పంపిస్తాం. భారతదేశ పౌరులకు రక్షణ కల్పిస్తాం. కుల, మతాలకు అతీతంగా భారతీయులకు రక్షణ ఉంటుంది. పొరుగు దేశాల్లో మత హింసను తట్టుకోలేక శరణార్థులుగా వచ్చినవారికి భారత పౌరసత్వం కల్పిస్తాం. బీజేపీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తాం. ఇది మోదీ గ్యారంటీ.

## వాణిజ్య బంధం బలోపేతం

ఈ ఒప్పందానికి న్యూజిలాండ్ పార్లమెంట్ ఆమోదం తెలపాల్సి ఉంది. ఇది ఈ ఏడాది చివరి నాటికి అమల్లోకి వస్తుందని భావిస్తున్నారు. భారత్‌లో కేంద్ర మంత్రివర్గం ఈ ఎఫ్‌టీఏను ఇప్పటికే ఆమోదించింది. ఒప్పందంపై భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, న్యూజిలాండ్ వాణిజ్య, పెట్టుబడుల శాఖ మంత్రి టాన్ మెక్‌క్లే సోమవారం ఢిల్లీలో సంతకాలు చేశారు. ఎఫ్‌టీఏతో ఇరుదేశాల మధ్య వస్తు సేవల ద్వైపాక్షిక వాణిజ్యం రాబోయే ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇండియా, న్యూజిలాండ్ మధ్య 2010లో చర్చలు ప్రారంభమయ్యాయి. 2015లో నిలిచిపోయాయి. గతేడాది మార్చిలో చర్చలు పునఃప్రారంభం కాగా, డిసెంబర్‌లో ముగిశాయి. తాజాగా సంతకాలు జరిగాయి.

## నేను రేపిస్టును కాను..!

విందులో కాల్పుల ఘటన జరగడానికి కొద్దిగా ముందు థామస్ అలెన్ తన ప్రణాళిక గురించి కుటుంబ సభ్యులకు మెయిల్ చేశాడు. ట్రంప్‌తో నిర్వహించిన '60 మినిట్స్' ఇంటర్వ్యూలో సీబీఎస్ రిపోర్టర్ నోరా ఓ డోనెల్.. థామస్ ప్రణాళికను చదివారు. "పిల్లలను లైంగికంగా వేధించే వ్యక్తి, రేపిస్ట్, ద్రోహి.. అలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తిని ఏమాత్రం అంగీకరించను" అని ఆ నోట్‌లో ఉన్న వాక్యాలను చదవగా.. ట్రంప్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను రేపి?స్టను కాదన్నారు. 'అంటే అతను రాసింది మీ గురించే అనుకుంటున్నారా?' అని నోరా ప్రశ్నించగా.. ఆమెపై ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "అతడే దాన్ని రాసుకున్నాడు. కానీ, నేను రేపి?స్టని కాను. ఏ మాత్రం సంబంధం లేనివాటిని నాకు ముడిపెట్టారు. నేను నిర్దోషిని" అని చెప్పారు. "మీరు ఆ నోట్ చదువుతారనే ఎదురుచూస్తున్నా. ఎందుకంటే ఈ షోలో అలాంటివి కచ్చితంగా చదువుతారు. మీరు చాలా భయంకరమైన వ్యక్తులు. అతను రాసుకున్నాడేమో. కానీ, నేను రేపి?స్టని కాను. నేనెవరినీ రేప్ చేయలేదు" అని ట్రంప్ ఆగ్రహంగా వ్యాఖ్యానించారు. "దయచేసి వినండి. నేను పిల్లలపై లైంగిక దాడి చేసిన వ్యక్తిని కాను. ఎవరో మానసిక ఆరోగ్యం సరిగా లేని వ్యక్తి రాసిన చెత్తను మీరు చదువుతున్నారు. అలాంటి అంశాలు చదవడం సిగ్గుచేటు. ఆ అంశాలతో నాకు సంబంధం లేదు" అని నోరాపై మండిపడ్డారు. ఇది చాలా అవమానకరమైన ప్రవర్తన అని ఆమెపై అసహనం వ్యక్తం చేశారు. అయితే, అతని నోట్ చదివానని, అది తన గురించే అనిపించేలా ఉందని ట్రంప్ అన్నారు.

## ఫ్రీగా పెట్రోల్ పంపిణీ..!

ఏపీలో గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. రాష్ట్రంలోని చాలా పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండగా, స్టాక్ ఉన్న కొన్ని చోట్ల వాహనదారులు కిలోమీటర్ల కొద్దీ బారులు తీరుతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను చక్కదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, తిరుపతికి చెందిన ఓ పెట్రోల్ బంక్ యజమాని తన పెద్ద మనసు చాటుకుని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తిరుపతి రూరల్ మండలం, తనపల్లి వద్ద ఐఓసీఎల్ పెట్రోల్ బంక్ యజమాని రొమ్మల రాజేష్ రెడ్డి, ప్రజల కష్టాలు చూసి చలించిపోయారు. తన బంకుకు వచ్చిన వాహనదారులకు ఉచితంగా లీటర్ పెట్రోల్ పంపిణీ చేస్తున్నారు. దాదాపు 5 వేల మందికి పెట్రోల్ ఉచితంగా అందించామని.. తన వద్ద స్టాక్ ఉన్నంత వరకు ఈ సేవ కొనసాగిస్తానని ఆయన తెలిపారు. అంతేగాక ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని క్యూలో నిలబడిన వారికి ఉచితంగా వాటర్ బాటిళ్లు కూడా అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... "గత మూడు రోజులుగా రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్ కొరతను, ప్రజల ఆందోళనను చూస్తున్నాను. ముఖ్యంగా తిరుమలకు వచ్చే భక్తులు, స్థానికులు పడుతున్న ఇబ్బందులు నన్ను కదిలించాయి. వారికి భరోసా ఇచ్చేందుకే నా వంతుగా ఈ చిన్న సాయం చేస్తున్నాను. ఎండలో వారి బాధను చూడలేకపోయాను" అని వివరించారు. రాష్ట్రంలో ఇంధన కొరతను నివారించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, ఆయిల్ కంపెనీలతో చర్చిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సంక్షోభం ఇలాగే కొనసాగితే, తన బంకుకు మళ్లీ స్టాక్ వచ్చిన వెంటనే మరికొన్ని రోజులు ఉచితంగా పెట్రోల్ పంపిణీ చేస్తానని రాజేష్ రెడ్డి ప్రకటించారు. రొమ్మల రాజేష్ రెడ్డి గతంలో తన ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని స్థానికులు చెబుతున్నారు. అసలే పెట్రోల్ దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ఉచితంగా ఇంధనం అందించడం గొప్ప విషయమని వాహనదారులు ఆయనను ప్రశంసిస్తున్నారు.

## ఈశాన్యంలో 2029కల్లా తీవ్రవాదం అంతం

**ఈ ఆగస్టు తర్వాత మణిపూర్ నుంచే ఆపరేషన్ మొదలు**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: డెడ్‌లైన్ పెట్టి మరీ మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాల తీవ్రవాదంపై దృష్టి సారించింది. ఈ ఏడాది మార్చి 31 లోపు మావోయిస్టులను ఆపరేషన్ కగార్ ద్వారా అంతం చేస్తామని ప్రకటించి.. ఆ దిశగా ఆపరేషన్లను నిర్వహించినట్టుగానే, ఈశాన్యాన్ని 2029 నాటికి తీవ్రవాద విముక్తి ప్రాంతంగా మార్చాలని కేంద్ర హోంశాఖ సంకల్పించింది. ఇందులోభాగంగా తొలుత మణిపూర్‌పై దృష్టి సారించారు. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్‌ను (సీఏపీఎఫ్) ఈ ఆపరేషన్‌కు వినియోగించనున్నారు. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో నిన్నటివరకు ఆపరేషన్లు నిర్వహించిన సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, నాగా బెటాలియన్ వంటి కేంద్ర పోలీసు విభాగాలనుంచీ కొన్ని బలగాలను ఈశాన్యానికి పంపించనున్నారు. మణిపూర్‌తోపాటు అసోం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్‌ల్లో తీవ్రవాద వ్యతిరేక చర్యలను రానున్నకాలంలో పెంచనున్నారు. ఈశాన్య రాష్ట్రాల పరిధిలో 16 తీవ్రవాద సంస్థలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని అంచనా. ఇందులో ఒక్క మణిపూర్‌లోనే ఎనిమిది సంస్థలు ఉన్నాయి.

## అమెరికాలో పరిస్థితులు బాగోలేవు భారత్‌కు తిరిగి రండి: శ్రీధర్ వెంబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: అమెరికాలో నివసిస్తున్న భారతీయులు స్వదేశానికి తిరిగి రావాలని, దేశాభివృద్ధికి తోడ్పడాలని జొహొ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు కోరారు. ఆయన ఈ మేరకు ఓ బహిరంగ లేఖ రాసి, ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వలసలు, ఉద్యోగాలకు సంబంధించి మారుతున్న దృక్పథాన్ని వివరించారు. 'భారత సోదర, సోదరీమణులారా.. 37 సంవత్సరాల క్రితం జేబులో డబ్బు లేకుండా నేను అమెరికాకు వచ్చినట్టే, మీరూ వచ్చారు. ఉన్నత చదువు, భారతీయ సంస్కారంతో అద్భుత విజయాలు సాధించారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. చాలా మంది అమెరికన్లు వారి ఉద్యోగాలను భారతీయులు లాక్కొంటున్నారని, మనం సాధించిన విజయం అన్యాయమని అంటున్నారు. ఈ సంఘర్షణలో మీరు ప్రేక్షకులు మాత్రమే. గ్రహించాల్సిన వాస్తవం ఏంటంటే.. ప్రపంచంలో భారతీయులకు గౌరవం దక్కాలంటే మన దేశం బలంగా నిలబడాలి. భారత్‌కు మీ నైపుణ్యం అవసరం. స్వదేశానికి తిరిగి రండి. మన యువతకు మీ సాంకేతిక నాయకత్వం అవసరం' అని శ్రీధర్ వెంబు కోరారు.

## బెంగాల్‌లో ముగిసిన ఎన్నికల ప్రచారం

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రం 6 గంటలకు తెరపడింది. రెండో, ఆఖరి దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనున్నది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అన్ని రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు చివరి వరకు ప్రయత్నించారు. ఎన్నికలు నిర్వహిస్తున్న 142 నియోజకవర్గాల్లో ఓటర్లను ప్రభావితం చేయడానికి ప్రధాన పార్టీలన్నీ పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించాయి. ఎన్నికలు జరుగుతున్న కీలక జిల్లాల్లో బీజేపీ చేపట్టిన ర్యాలీల్లో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. మరోవైపు అధికార తృణమూల్ గెలుపు కోసం సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఓటర్లను నేరుగా కలుసుకోవటంతో సహా, క్షేత్రస్థాయి ప్రచారాన్ని కొనసాగించారు. మమత పాలన, రాష్ట్రలో శాంతి భద్రతలు, గుర్తింపు సమస్యలను ప్రస్తావిస్తూ అమిత్ షా, యోగి ఆదిత్యానాథ్ పెద్ద ఎత్తున విమర్శలకు దిగారు.

# పరిచయం

ప్రశాంతంగా ఉండాలంటే
కొన్ని చూసినా మౌనంగా ఉండు
వాటిని పదే పదే ప్రశ్నించకు
కొన్ని నీకు బాగా తెలిసినా
నీ మెప్పుకోసం వాదించకు
నువ్వు అవసరం అయిన చోట
ఖచ్చితంగా మాట్లాడాలి
అనవసరం అయిన చోట మాత్రం
అస్సలు మాట్లాడొద్దు
నీ ఉచిత సలహాలు అనేవి
ఇక్కడ ఎవ్వరికీ అవసరం లేదు
అలా ఉండగలిగితేనే
ప్రశాంతత దొరుకుతుందని గ్రహించు
ఏ పరిచయం మనతో
ఎంత వరకు ప్రయాణిస్తుందో
మనకు తెలియకపోవచ్చు
కానీ... ప్రతి రోజూ ఒక పలకరింపు
ఆ పరిచయానికి ఇంకొంచం
ప్రాణం పోస్తుందని గ్రహించు
ఏ జీవితానికి వారంటే లేదు
మనిషికి గ్యారంటీ లేదు
మీ ప్రతి చిన్న చిన్న
క్షణాలను కూడా ఆనందించండి.



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

# కావలిలో దశాబ్దాల చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపడం మనసుకు సంతృప్తిగా ఉంది

**–ఎమ్మెల్యే గారు చెప్పిన వెంటనే 24 గంటల్లోనే ఫైల్ క్లియర్ చేశాను**
**- ప్రజలకు మంచి చేయడంలోనే ఆనందం లభిస్తుంది : జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల**

**కావలి, ఏప్రిల్ 27 :** "కావలి వెంగళరావు నగర్‌లో సుమారు రెండు వేల కుటుంబాలకు ఎంతో కొంత మంచి చేసాననే సంతృప్తి కలిగింది" అని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల అన్నారు. సోమవారం కావలి పట్టణంలో పర్యటించిన ఆయన, ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంగళరావు నగర్ లో నిర్వహించిన చుక్కల భూమి విముక్తి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గారు ఈ సమస్యపై ప్రత్యేకంగా చర్చించినప్పుడు 24 గంటల్లో పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చానని, ఆ మేరకు అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యను పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా పనిచేశారని, వారికి అభినందనలు తెలిపారు. తాను ట్రైనింగ్‌లో ఉన్నప్పుడు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి చెప్పిన "కలెక్టర్‌గా ఉన్న అవకాశాలను ప్రజల మేలు కోసం వినియోగించాలి" అనే మాటలను ఎప్పటికీ గుర్తుంచుకుని పనిచేస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ చుక్కల భూముల సమస్యకు సంబంధించిన ఫైల్‌ను క్లియర్ చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గారు ఎంతో కృషి చేశారని, ఆయన సహకారంతోనే అధికార యంత్రాంగం వేగంగా స్పందించగలిగిందని తెలిపారు. సుమారు రెండు వేల కుటుంబాలకు ఈ చుక్కల భూముల సమస్య పరిష్కారం వల్ల మంచి జరిగిందని కలెక్టర్ చెప్పారు. రాబోయే రోజుల్లో కావలి పట్టణం గోల్డెన్ సిటీగా మారుతుందని, పెద్ద ఎత్తున



పరిశ్రమలు రావడంతో వచ్చే రెండేళ్లలో ఊహించని అభివృద్ధి జరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నం, తిరుపతి నగరాల సరసన కావలి కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇంకా జిల్లాలో చుక్కల భూముల సమస్యలు ఎక్కడైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, రెండు రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**దమ్మున్న అధికారులు ఉంటే ఎంతటి సమస్యనైనా పరిష్కరించవచ్చు : ఎమ్మెల్యే కృష్ణారెడ్డి**

ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దమ్మున్న అధికారులు ఉంటే ఎంతటి సమస్యనైనా పరిష్కరించవచ్చని ఈ ఘటన నిరూపించిందన్నారు. కలెక్టర్ హిమాన్ను శుక్లా, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లకు కావలి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుమారు 190 ఎకరాల చుక్కల భూముల సమస్య పరిష్కారంతో వెంగళరావు నగర్ ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని, ఈ రోజు కావలి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు తమ ఇళ్లపై హక్కులు లేకుండా, పిల్లల చదువులకు రుణాలు పొందలేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఎన్నికల హామీ మేరకు సమస్యను పరిష్కరించి రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించడం ఆనందంగా ఉందని, ఇకపై ఈ సర్వే నంబర్లలోని భూములను పూర్తి హక్కులతో రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్‌పై తనకు ఎంతో అభిమానం పెరిగిందని, తాను ఆయనకు "ఫ్యాన్"గా మారిపోయానని వ్యాఖ్యానించారు. కావలి అభివృద్ధిపై కలెక్టర్ చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయం అని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తుండగా, జిల్లా స్థాయిలో కలెక్టర్ అదే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. బీపీసీఎల్, ఇండోస్ పరిశ్రమలు, దామవరంలో విమానాశ్రయం వంటి ప్రాజెక్టులు అమలైతే కావలి పట్టణ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని, పరిశ్రమల ద్వారా యువతకు భారీగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. కావలి ప్రజలు శాంతికాముకులని, జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతంపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ మరింత కొనసాగాలని కోరారు. చుక్కల భూముల సమస్య పరిష్కారంతో వెంగళరావు నగర్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే, కార్పొరేటర్లతో కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం చుక్కల భూముల సమస్యను పరిష్కరిస్తూ కలెక్టర్ గారు ఇచ్చిన ప్రొసిడింగ్ ఉత్తర్వుల కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. తొలుత రైల్వే అండర్‌పాస్ పనులను ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఉదయగిరి రోడ్ నుంచి ఐడిఎస్ఎంటీ లేఅవుట్ వరకు సుమారు కోటి రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎలీషా బాబు, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పేరుతున్న ఎండలు-అయిన తప్పని ఇబందులు

**-జిల్లా నలు మూలాల నుంచి ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కు ప్రజలు.**
**. -కలెక్టర్ కార్యాలయం సౌకర్యాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు**



**నెల్లూరు సిటీ... ఏప్రియల్ /27/(విజ్ఞాన్ ప్రతి నిధి )** నెల్లూరు జిల్లా లో ఎండలు మండుతున్నాయి. మధ్యాహ్నం పూట నిప్పులు కొలిమి లాగా ఉంటుంది వాతావరణం అయినప్పటికీ ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నారు.. ఎండను సైతం లెకచేయకుండ జిల్లా నలుమూలల నుంచి తమ సమస్య లు పరిష్కారం కోసం నెల్లూరు లోని కలెక్టర్ కార్యాలయం వస్తున్నారు.. అయితే కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో అర్జీదారులు కూర్చొనేందుకు ఒక హాల్ తరహాలో ఏర్పాటు చేయడం తో అర్జీదారులు సేద తీరుతున్నారు.. అలాగే మంచి నీటి సౌకర్యం వైద్య బృందం అందుబాటులో ఉ ఒడటం మధ్యాహ్నం అర్జీ దారులకు భోజనం ఏర్పాటు చేయడం తో సమస్య దారులు ఇక్కడే భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. జిల్లా లోని అన్ని శాఖల అధికారులు ఇక్కడ అందుబాటులో ఉంటారని సోమవారం కలెక్టర్ కార్యాలయం వస్తున్నట్లు పలువురు అర్జీ దారులు అంటున్నారు.. ఇక కలెక్టర్ కార్యాలయం వస్తున్నప్రజల కు ఇబ్బంది లేకుండా చేసిన జిల్లా కలెక్టర్ సేవ ను ప్రశంస సిస్తున్నారు....

## అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి సీనియర్ నాయకుడిని పరామర్శించిన..ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..



**కావలి మండలం సిరిపురం, సోమవారం-27 :** కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు నాయుడు రాంప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, సోమవారం ఆయన సిరిపురం గ్రామంలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వైద్యులు సూచించిన విధంగా జాగ్రత్తలు పాటించాలని రాంప్రసాద్‌కు సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కలెక్టర్ ఆదేశాలతో అధికారుల తనిఖీలు...

**పల్నాడు జిల్లాలో పెట్రోల్ డీజిల్ 'షాక్' లేదు**
**బంకుల్లో డీజిల్ ఉన్న నో స్టాక్ బోర్డులులి**
**వాహనదారులకు ఊరట**

**పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం, మణికుమార్.**



పల్నాడు జిల్లాలో పెట్రోల్ బంకుల్లోని డీజిల్, పెట్రోల్ స్టాక్ ఉన్న లేదు అంటూ నో స్టాక్ బోర్డులు ఆయా బంక్ యజమానులు ఏర్పాటు చేశారు.. దీంతో పెట్రోల్ డీజిల్ కోసం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మీడియా ద్వారా ప్రచారం జరిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు తనిఖీలు చేయగా స్టాక్ ఉన్నట్లు తెలిసింది. దీంతో అధికారులు దగ్గరుండి నో స్టాక్ బోర్డులు తీసివేసి పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చేయడంతో వాహనదారులకు ఊరట లభించింది.. పెట్రోల్, డీజిల్ కృత్రిమంగా కొరత సృష్టించడమే గాని కొరత ఏమి లేదని అధికారులు తెలుపుతున్నారు... పల్నాడు ప్రాంత ప్రజలు జిల్లా కలెక్టర్ మరియు అధికార యంత్రాంగానికి డీజిల్ పెట్రోల్ కొరత లేకుండా చూడటంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.....

## గోళ్ళ వెంకయ్యకి నివాళి అర్పించిన..ఎమ్మెల్యే కావ్యక్రిష్ణారెడ్డి



**కావలి, సోమవారం-27** కావలి పట్టణంలోని 23వ వార్డులో టీడీపీ కుటుంబ సభ్యులు అమర జ్యోతి తండ్రి గారు గోళ్ళ వెంకయ్య మృతి చెందారు విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెంటనే వారి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వార్డు నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొని మృతుడి భౌతికకాయానికి నివాళులర్పించారు.

## కావలి రూరల్‌లో అభివృద్ధి... చెరువుల మరమ్మత్తులకు శ్రీకారం చుట్టిన..ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..



**కావలి రూరల్ మండలం సిరిపురం, సోమవారం- 27..** కావలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కావలి రూరల్ మండలం సిరిపురం పంచాయతీ పరిధిలోని నారాయణపురం చెరువు, సిరిపురం చెరువు మరమ్మత్తులకు కోటి పదిలక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పనులను స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సోమవారం పనులను ప్రారంభించారు. ఖీణ=, === నిధులతో చేపడుతున్న ఈ పనులకు అధికారులు, పార్టీ నాయకులతో కలిసి టెంకాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమైన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు..కావలి రూరల్‌లో చేపడుతున్న ఈ చెరువుల మరమ్మత్తులు సాగునీటి అవసరాలను తీర్చడమే కాకుండా, స్థానిక రైతులకు పెద్ద ఎత్తున ఉపయోగపడనున్నాయని అధికారులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అధికారులు,పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## కావలి పట్టణంలో జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్ను శుక్ల పర్యటన

ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గారితో కలిసి రైల్వే అండర్ పాస్ ను పరిశీ లించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఉ దయగిరి రోడ్డు నుంచి ఐడి



ఎస్ఎంటీ లేఅవుట్ వరకు కోటి రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కలెక్టర్ వెంగళరావు నగర్ ప్రజల చిరకాల కోరికను నెరవేరుస్తూ చేపట్టిన చుక్కల భూములకు విముక్తి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

## కావలిలో పలు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**-కోటి రూపాయల సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన కలెక్టర్**

**కావలి,ఏప్రిల్ 27:** జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల సోమవారం కావలి విచ్చేశారు. కావలి శాసనసభ్యులు డివీ కృష్ణారెడ్డి తో కలసి పలు ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా పరిశీలించారు. ముందుగా కావలి పట్టణంలోని ముసునూరు ఇందిరమ్మ కాలనీ మధ్యలో రైల్వే అండర్ పాస్ ను ఎమ్మెల్యేతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఇందిరమ్మ కాలనీ వాసులు ఎంతో కాలం నుండి రోడ్డు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఆ విషయాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా, ఆ రోడ్డు విషయమై కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నుంచి కచ్చేరి మిట్ట మీదుగా వెంగళరావు నగర్ పోతున్న రోడ్డు విషయమై ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి వివరించారు. రైల్వే బ్రిడ్జిని ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేయడంతో ఆ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కావలి పట్టణం బాపూజీ నగర్ 29వ వార్డు ప్రాంతంలో 60 అడుగుల రోడ్డు కు ఏ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి కోటి రూపాయల నిధులతో ఉదయగిరి రోడ్డు నుంచి ఐ.డి.ఎస్.ఎం.టి లేఔట్స్ వరకు వేస్తున్న సిసి రోడ్డుకు జిల్లా కలెక్టర్ హిమన్స్ శుక్ల శంకుస్థాపన చేశారు.



ఏ.పీ.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులతో ఈ రోడ్డు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఈ రోడ్డు ఈ ప్రాంత ప్రజలకు ఎంతైనా సౌలభ్యకరంగా ఉంటుందనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల తో కలసి జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, కావలి ఆర్డిఓ బి ఎలీషా, కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్,తహసిల్దార్ శ్రావణ్ కుమార్, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులు దినేష్,మోహిని లను ఆశీర్వదించిన దద్దాల



కనిగిరి మున్సిపాలిటీ – పాతూరు లో వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ కో–ఆప్షన్ సభ్యులు చింతం శ్రీను– సావిత్రి గారి నివాసంలో సత్యనారాయణ స్వామి వ్రతంలో సోమవారం సాయంత్రం కనిగిరి నియోజకవర్గం నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నూతన వధూవరులు దినేష్ వెడ్స్ మోహిని లను ఆశీర్వదించి,వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,కటికల వెంకటరత్నం,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,షేక్ జిలాని,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,దాసరి మురళి, ముల్లంగి శ్రీహరి రెడ్డి,మిట్ట రమేష్ రెడ్డి,పలుకూరి భాస్కర్ ,షేక్ ఖాసిం వలి, బత్తుల మాలి, షేక్ షకీలా, షేక్ కరీముల్లా, షేక్ నాగూర్ వలి,బుర్రి రామ్, బుర్రి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు...

## కోదండ రామస్వామి ఆలయ శేషవాహన సేవలో పాల్గన్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

**- పూర్ణ కుంభంతో అపూర్వ స్వాగతం.**



కోవూరు పట్టణంలోని కోదండ రామస్వామి ఆలయ ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన విశేష శేషవాహన సేవలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. ? ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో స్వామి వారి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి ఆలయ అర్చకులు వేద మం త్రోచ్ఛారణల మధ్య తీర్థప్రసాదాలను అందజేశారు. విపిఆర్ ఫౌండేషన్ సహకారంతో చిరు వ్యాపారుల జీవనాపాది కోసం అందజేసిన దోపుడుబండ్లలో వ్యాపారం చేసుకుంటున్న వారిని చూసి ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ పరిసరాలలోని తోపుడు బండ్ల వారితో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆప్యాయత పలకరింపు చూసిన స్థానికులు మానవ సేవయే మాధవసేవ అన్న ఆర్యోక్తిని అక్షరాల అమలు చేస్తున్న ఆమె సేవలను కొనియాడారు

## విక్రమ సింహపురి వర్సిటీలో ఘనంగా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి

**సమాజ సేవకు నిలువుటద్దం రాజా వెంకటాద్రి నాయుడు**

**వి ఎస్ యూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు**



విక్రమ సింహపురి యూనివర్సిటీ (విఎస్‌యూ) పరిపాలన భవనంలో రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు హాజరై, వెంకటాద్రి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. రాజా వెంకటాద్రి నాయుడు సమాజ సేవ, దాతృత్వం, ధర్మపరతకు ప్రతీక అని కొనియాడారు. ఆయన జీవితం ఆదర్శవంతమైన నాయకత్వ లక్షణాలను నేర్పుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను పెంపొందించుకున్నప్పుడే సమాజంలో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. నేటి తరానికి ఆయన జీవితం ఒక గొప్ప ప్రేరణ అని, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ, సామాజిక బాధ్యతతో అవసరమైన వారికి సాయం చేసే గుణాన్ని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయాలు కేవలం జ్ఞాన కేంద్రాలుగానే కాకుండా, సమాజానికి నిస్వార్థంగా సేవ చేసే ఉత్తమ పౌరులను తయారు చేసే వేదికలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ.. చరిత్రలో వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. విద్య, ధర్మం, దాతృత్వం అనే త్రిముఖ విలువలను సమన్వయం చేస్తూ ఆయన అందించిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆర్. మధుమతి, ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయశంకర్, డాక్టర్ సిహెచ్. వెంకట్రాయులు, పలువురు అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరిలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

?హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కనిగిరి పట్టణంలో నిర్వహించనున్న "హనుమాన్ శోభాయాత్ర"కు సంబంధించిన పోస్టర్లు మరియు పాంప్లెట్లను కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని కొనియాడారు. హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**కార్యక్రమ వివరాలు:**హనుమాన్ శోభాయాత్ర ఉత్సవ కమిటీ – కనిగిరి ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ మాస బహుళ దశమి, అనగా 10-05-2026 ఆదివారం నాడు ఈ శోభాయాత్ర నిర్వహించబడుతుంది. ?సమయం: సాయంత్రం 4 గంటలకు ప్రారంభం: కనిగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి



ముగింపు: కొత్తూరు శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం వరకు

ఈ శోభాయాత్రలో హిందూ సోదర సోదరీమణులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని, హిందూ ఐక్యతను చాటిచెప్పి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ?ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# హిందూ ఐక్యతను చాటుదాం.. మే 10న కనిగిరిలో హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి

**?- పోస్టర్ మరియు బైక్ స్టిక్కర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**

కనిగిరి పట్టణంలో మే 10వ తేదీన నిర్వహించ తలపెట్టిన హనుమాన్ శోభాయాత్రకు సంబంధించిన ఆహ్వాన పత్రిక ను మరియు బైక్ స్టిక్కర్లను సోమవారం కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో గల టీడీపీ కార్యాలయంలో కనిగిరి ఎమ్మెల్యే మరియు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ? ?ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ శోభాయాత్ర కేవలం ఒక ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాదని, హిందువులందరి ఆత్మగౌరవానికి మరియు ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. "హిందువులందరూ కులమతాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి, పెద్ద ఎత్తున పాల్గొని మన ఐక్యతను చాటుతూ ఈ యాత్రను విజయవంతం చేయాలని" వారు ఆకాంక్షించారు. ? ?ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పట్టణంలో భక్తి భావాన్ని చాటిచెప్పే ఇలాంటి కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. మే 10న జరిగే ఈ భారీ శోభాయాత్రకు రావాల్సిందిగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని



కనిగిరి పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ను కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ?ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ?వద్దిపాటి వెంకటేష్, ఈర్ల విజయరామరాజు ?కొబ్బరి బొండాల సుబ్బారావు, మల్లెల గోమ్స్ ?అభిలాష్, భాస్కర్, కోమటిగుంట్ల బాబురావు,పల్లా మాలకొండయ్య,?నవీన్, నల్లబోతుల దొరసాని, అచ్చాల తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వీపిఆర్,సేవాకార్యక్రమాలుగిన్నిస్ బుక్ రికార్డ్ సృష్టిస్తారు : మాజీ ఎమ్మెల్యే వంటేరు.

**జలదంకివిజ్ఞానపత్రిక, ఏప్రియల్ 27:** జలదంకి మండలంబ్రాహ్మణకాక గ్రామంలో సోమవారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రశాంతి రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రతి పేదవానికి సహాయం చేయాలనే ఉద్దేశంతో బ్రాహ్మణ కాక గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో 327 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 177మందికి కంటి ఉచితంగాఅద్దములు పంపిణీచేశారు. అదేవిధంగా మంగళవారం అగ్రహారం,9వ మైలు తదితర గ్రామాలలో కూడా ఉచిత విపిఆర్ నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బ్రాహ్మణకాక లోని తన నివాసంలో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వారు చేసే సేవా కార్యక్రమాలు విపిఆర్ వాటర్ ప్లాంట్ లు, వి పి ఆర్ ఉచిత నేత్ర వైద్యం, విపిఆర్ టైం సైకిల్,ఉ



చిత విద్య, జిల్లాలోఅనేక దేవాలయాలకు ఆర్థికంగాసహకారంచేస్తూ ఉన్నారు.వారు చేసే సేవలు గిన్నిస్ బుక్,రికార్డుకాబోతున్నాయని వారు చేసే సేవలు వెలి కట్టలేని అనికావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విపిఆర్ నేత్ర ఫౌండేషన్ చీప్ కోఆర్డినేటర్ ఎన్.శంకర్, బ్రాహ్మణ కాక మాజీ సర్పంచ్ ఇండ్ల సుధాకర్, మాజీ వైస్ ప్రెసిడెంట్ దగ్గుమాటి మాల్యాద్రిరెడ్డి, వంటేరు నంద గోపాల్ రెడ్డి, మారెళ్ళ బ్రహ్మారెడ్డి, దగుమాటి శ్రీనివాసులు రెడ్డి వేకల శ్రీనాథ్ రెడ్డి, గంగపట్లమాలకొండయ్యగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరతను నివారించాలని ఆర్డీఓ కు బిజెపి వినతి

? స్థానిక పెట్రోల్ బంకుల్లో నెలకొన్న పెట్రోల్ మరియు డీజిల్ కొరతను నివారించాలని, కృత్రిమ కొరత సృష్టిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గారికి వినతిపత్రం అందజేసారు. ? ? మార్కెట్‌లో ఇంధన సరఫరా సాధారణంగానే ఉన్నప్పటికీ, కొన్ని బంకుల యాజమాన్యాలు కావాలనే 'నో స్టాక్' బోర్డులు పెట్టి అక్రమ నిల్వలకు పాల్పడుతున్నాయని బిజెపి నాయకులు ఆరోపించారు. ? ఇంధనం దొరకక పోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు మరియు సామాన్య ప్రజలు గంటల తరబడి బంకుల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్ దొరకకపోవడం వల్ల రైతులు ట్రాక్టర్లు, యంత్రాలు నడపలేక తీవ్రంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. ? =ఖా గారు వెంటనే స్పందించి పెట్రోల్ బంకుల్లో స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే బంకుల లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ? ?ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ .. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే బ్లాక్ మార్కెట్



దందా సాగుతోంది. సామాన్యుల అవసరాలను ఆసరాగా చేసుకుని దోపిడీకి పాల్పడితే సహించేది లేదు. తక్షణమే నిరంతరాయంగా ఇంధన సరఫరా జరిగేలా చూడాలి, అని హెచ్చరించారు. ?బిజెపి నాయకుల ఫిర్యాదుపై స్పందించిన =ఖా, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, బంకుల్లో తనిఖీలు నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్,బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి దేవాండ్ల రాకేష్,శ్రీనివాసులు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వంటేరువరదారెడ్డి ట్రస్టు ద్వారావిద్యా, వైద్యం,ఉ పాధిపైదృష్టి పెడతా మాజీ ఎమ్మెల్యే వంటేరు.



**జలదంకి:విజ్ఞానపత్రిక,ఏప్రియల్ 27:** జలదంకి మండలం బ్రాహ్మణకాక గ్రామంలోసోమవారంకావలిమాజీశాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆయన నివాసంలో పత్రికా విలేకరుల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫ్రీ ఫోర్ కార్యక్రమంలో భాగంగా మండలంలో త్వరలో ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా 1300 మందివిద్యార్థులకుసైకిల్ లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా వంటేరు వరదారెడ్డి ట్రస్టు ద్వారా అవసరమైన చోట్ల వాటర్ ప్లాంట్ లు నిర్మిస్తాననివిద్యార్థిని విద్యార్థులకు ఉపాధి కల్పన కొరకు కంప్యూటర్ స్కిల్స్ కు సంబంధించిన కోర్సులు నేర్పించి ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు కుట్టు మిషన్ల ట్రైనింగ్ ఏర్పాటు చేసి ఉచితంగా ట్రస్ట్ ద్వారా టైలరింగ్ మిషన్లు పంపిణీ చేస్తామని అదేవిధంగా జలదంకి మండలంలో రైతాంగం కోసం ధాన్యం స్టాక్ చేయుటకు గోదామును ఏర్పాటు చేస్తామని నిరుద్యోగ యువతీ యువకులకు ట్రస్టు ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాల కోసం కార్పొరేట్ కంపెనీలతో మాట్లాడి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు. నిరంతరం అభివృద్ధి సంక్షేమంగా ముందుకు కొనసాగుతామని తెలిపారు. జలదంకి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని జలదంకి లోఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి, బిజెపి నాయకులు మారెళ్ళ బ్రహ్మారెడ్డి, తదితర నాయకులుపాల్గొన్నారు.

## పెట్రోల్ కొరత లేదు - వదంతులు నమ్మవద్దు

**- కోవూరు శివార్లలో జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్ బంక్ ఆకస్మిక తనిఖీ.**

**- సిఎం చంద్రబాబు నాయుడు జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ఇంధన సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తున్నారు.**

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



పెట్రోల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కోవూరు శివార్లలోని జాతీయ రహదారిపై గల చౌదరి పెట్రోల్ బంకును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ ఉన్న నిల్వలను మరియు రికార్డులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెట్రోల్ కొరత ఉందని వస్తున్న వార్తల్లో ఎటువంటి నిజం లేదని కేవలం కొందరు కావాలనే ఇటువంటి వదంతులను వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు భయంతో ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు రావడంతో రోజువారీ కంటే రెట్టింపు వ్యాపారం జరుగుతోందని అనవసరపు రద్దీ వల్ల సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా జిల్లా అధికారులతో ఎప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ఇంధన సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పెట్రోల్ మరియు డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ప్రజలు బంకుల వద్ద గంటల తరబడి బారులు తీరి కంగారు పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని ఆమె ప్రజలకు ధైర్యం చెప్పారు.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Bulidings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buldings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.